# బీఆర్ఎస్‌తోనే మరింత అభివృద్ధి



బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఎమ్మెల్యే ఎస్.ఆర్‌రెడ్డి

- ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

నారాయణపేట, నవంబర్ 19: బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారానే మరింత అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. మరికల్ మండలం గోటూర్ గ్రామానికి చెందిన 80 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పట్టణంలోని 21వ వార్డుకు చెందిన 30 మంది కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి మద్దతు పలుకుతున్నారన్నారు. నియోజవర్గంలో రూ. కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనిస్తుందని, దీనికి కొనసాగించాలంటే బీఆర్ఎస్‌కే పట్టం కట్టాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



బీఆర్ఎస్‌లో చేరినవారితో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

ఊట్కూర్, నవంబర్ 19: పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలిపాడని, ప్రజల ఆశీర్వాదంతో వచ్చేది మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దపొర్ల గ్రామానికి చెందిన 40 మంది ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కుండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మరో పది రోజుల్లో జరిగే శాసన సభ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓట్లేయించి ఎమ్మెల్యేగా తనను, సీఎంగా కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, నాయకులు డాక్టర్ రఘు, అంజప్ప తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రదాతను మరోసారి గెలిపించాలి

- ఎమ్మెల్యే ఎస్.ఆర్‌రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి

నారాయణపేట, నవంబర్ 19: నిరంతరం ప్రజల అభ్యున్నతి కోసం పని చేస్తున్న ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి స్వాతిరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని 7వ వార్డులోని భీమండి కాలనీలో ఇంటింటి ప్రచారం చేశారు. ఎమ్మెల్యేగా రాజేందర్‌రెడ్డి చేసిన అభివృద్ధి, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఓటర్లను ఆప్యాయంగా పలుకరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. తొమ్మిదేండ్లుగా రాష్ట్రంలో ఆదర్శవంతమైన పాలన అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. బీఆర్ఎస్ పాలనలో కులమతాలు, రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో పేద, బడుగు బలహీన వర్గాలకు మరింత లబ్ధి చేకూరనుందన్నారు. కనీవినీ ఎరగని రీతిలో పట్టణం అభివృద్ధి చెందిందన్నారు. పట్టణం మరింతగా అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ పార్టీ గెలుపొందాల్సిన అవసరం ఉందన్నారు. కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌పర్సన్ అనసూయ, కౌన్సిలర్లు నారాయణమ్మ, శిరీష, అనిత, రాజేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

**ముమ్మర ప్రచారం**

నారాయణపేట టౌన్, నవంబర్ 19: పట్టణంలోని 8,9,11,12,13,18 తదితర వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు గడపగడపకు తిరుగుతూ బీఆర్ఎస్ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, మ్యానిఫెస్టోను వివరించారు. మ్యానిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేసి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నారాయణమ్మ, బీఆర్ఎస్ నాయకులు వెంకట్రాములు, శివరాంరెడ్డి, కార్తీక్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**మరికల్ మండలంలో..**

మరికల్, నవంబర్ 19 : మండల కేంద్రంతో పాటు మరికల్, పెద్దచింతకుంట, రాకొండ, పస్పుల, గ్రామాల్లో ఎంపీపీ శ్రీకళారెడ్డి బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రవికుమార్, ఎంపీటీసీ గోపాల్, సుజాత, నాయకులు హచ్ శ్రీనివాసులు, హన్మిరెడ్డి, రామస్వామి,రాజేశ్, కొండారెడ్డి, కృష్ణయ్య, ఉప సర్పంచ్ నర్సింహారెడ్డి,గాదం మల్లేశ్, పుల్లయ్యగౌడ్, బసంత్, జగదీశ్, రామన్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతయ్య, కార్యదర్శి కృష్ణారెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



పేట పట్టణంలో ప్రచారం చేస్తున్న స్వాతిరెడ్డి

**దామరగిద్దలో..**

దామరగిద్ద, నవంబర్ 19: మండల కేంద్రంతో పాటు గడిమున్కన్‌పల్లి, ఉడ్మల్‌గిద్ద, ముస్తాపేట గ్రామాలలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటిప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రైతుసమితి జిల్లా కన్వీనర్ భీమయ్యగౌడ్, పట్టణ అధ్యక్షుడు అశోక్‌గౌడ్, మాజీ ఉప సర్పంచ్ శెట్టి శ్రీనివాస్, గడిమున్కన్‌పల్లి సర్పంచ్ జీసుభాష్, నాయకులు క్యాసారం భీంరెడ్డి, శరణప్ప, మాజీ సర్పంచ్ మొగులప్ప, వెంకట్‌రెడ్డి, జిల భీంశప్ప, భీంసేన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**ధన్వాడలో..**

ధన్వాడ, నవంబర్19 : మండల లోనిమందిపల్లీ తండాలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఓటమిభయంతో అడ్డదారులు

- కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

కోస్గి, నవంబర్ 19 : ఓటమి భయంతో రేవంత్‌రెడ్డి నీచానికి దిగజారి అడ్డదారులు తొక్కుతున్నారని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కోస్గి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మట్లాడారు. రేవంత్ రెడ్డి కొడంగల్‌లో ఓడిపోతానని గ్రహించి మా మామ కాంగ్రెస్‌లో చేరాడని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నాడని మండిపడారు. మా సొంత మామ స్వర్గీయ రాఘునాథ్ రెడ్డి తమ్ముడు జగన్నాథ్ రెడ్డిని మభ్యపెట్టి శుక్రవారం కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారన్నారు. రాజకీయ అనుభవంలేని జగన్నాథ్‌రెడ్డిని పార్టీలోకి తీసుకొని కొత్తగా జిమ్మిక్కులు. మొదలు పెట్టారన్నారు. 2018 ఎన్నికల్లో మా మామ చనిపోతే నేను రాలేదని రేవంత్‌రెడ్డి చెప్పారన్నారు. మా మామ చనిపోయిన ఆరు నెలలకు మా పెండ్లి జరిగిందని గుర్తుచేశారు. శుక్రవారం బొంరాస్‌పేట్ మండలంలో నిర్వహించిన రోడ్ షోకు జనాలు రకపోవడంతో రేవంత్‌కు మతి భ్రమించి ఎం చేస్తున్నాడో ఆయనకే అర్థం కావడంలేదన్నారు. తొమ్మిదేండ్లు ఎమ్మెల్యేగా ఉండి కొండగల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకుండా హైదరాబాద్‌లో ఉండి చంద్ర బాబుకు తొత్తుగా ఉండి, బినామి కంపెనీలు , బ్లాక్‌మేల్ చేసి సంపాదించిన డబ్బుతో పీసీసీ పదవి కొనుగోలు చేశాడన్నారు. ఆ డబ్బు తిరిగి రాబట్టేందుకు ఎమ్మెల్యే టికెట్లు అమ్ముకున్న బ్రోకర్ రేవంత్‌రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి చేసే మోసాలను కొడంగల్ ప్రజ లు గమనించాలని, ముఖ్యంగా కోస్గి ప్రజలు ఆయన జిమ్మిక్కులను నమొద్దన్నారు. సర్జఖాన్‌పేట్ గ్రామంలో రేవంత్‌రెడ్డి కారాయి గుండాలు ప్రచారానికొచ్చిన బీఆర్ఎస్ నాయులపై దాడి చేయడంతో పాటు కోస్గి పట్టణంలో ధర్నా చేస్తున్న మానాయకులపై రాళ్లతో దాడి చేయించాడన్నారు. కొడంగల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానంటున్న నీకు దమ్ము ధైర్యం ఉంటే ప్రజల మధ్యకు వచ్చి ఓట్లు అడగాలని రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. సమావేశంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ సలీం, మున్సిపల్ చైర్ పర్సన్ మ్యాకల శిరీష, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేణుగోపాల్ , కౌన్సిలర్లు మాస్టర్ శ్రీనివాస్, బాలేశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హన్మంతు రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మ్యాకల రాజేశ్, ఇన్‌చార్జి కవిత, బీఆర్ఎస్ నాయకులు రాజేందర్‌రెడ్డి, రాము, ఎర్రకిష్టప్ప, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# హస్తానికి ఓటేస్తే ఆగమే

- ఎమ్మెల్యే చిట్టెం తనయుడు చాణక్యరెడ్డి



నర్వమండలంలో ప్రచారం చేస్తున్న చిట్టెం చాణక్యరెడ్డి

నర్వ, నవంబర్19: కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఓటేస్తే రాష్ట్రాన్ని ఆగం చేస్తారని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి తనయుడు చిట్టెం చాణక్య రెడ్డి ప్రజలకు సూచించారు.ఆదివారం నర్వ మండలం ఎల్లంపల్లి, పాతర్‌చేడ్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే చిట్టెంను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఊట్కూర్‌లో..**

ఊట్కూర్, నవంబర్ 19: బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిట్టెం రామ్మో హన్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని జెడ్పీటీసీ అశోక్‌కుమార్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, సర్పంచుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు సూర్యప్రకాశ్ రెడ్డి ప్రజలను కోరారు. ఆదివారం మండలకేంద్రంతో పాటు నిడుగుర్తి, తిమ్మారెడ్డిపల్లితండా, లక్ష్మిపల్లి, పెద్దజట్రం, తిప్రాస్‌పల్లి, అవుసలోనిపల్లి, మల్లేపల్లి, వల్లంపల్లి గ్రామాల్లో జెడ్పీటీసీ విమలదేవి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, సర్పంచులు సుమంగళ, కతలప్ప, వెంకటేశ్ గౌడ్, విజయభాస్కర్‌రెడ్డి, బస్సప్ప, వడ్డ మోనప్ప, జమీర్, ఒబేదుర్ రహిమాన్, జగదీశ్‌గౌడ్, మహేశ్‌రెడ్డి, షేక్షమి, సమీతదితరులు పాల్గొన్నారు.

**అమరచింతలో..**

అమరచింత, నవంబర్ 19: పట్టణంలోని అన్ని వార్డుల్లో మున్సిపాల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ వార్డు ఇన్‌చార్జీలతో కలిసి ఇంటింటి తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో వివరిస్తూ ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఆయా వార్డుల ఇన్‌చార్జిలు నరేశ్‌రెడ్డి, నర్సింహులుగౌడ్, రాజేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్, జింక రవి, లెనిన్, సింధూ, రఫీ, సయ్యద్ కలాంపాష తదితరులు ఉన్నారు.

**ఆత్మకూర్‌లో..**

ఆత్మకూరు, నవంబర్ 19: సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకపోతున్నదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. చైర్‌పర్సన్ గాయిత్రియాదవ్, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డిల ఆధ్వర్యంలో కౌన్సిలర్లు ఆయా వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

**మాగనూర్‌లో..**

మాగనూరు నవంబర్ 19: బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని పరమం దొడ్డి, నేరేడుగం, కొల్పూర్, మాగనూరు తదితర గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

# అన్ని మతాల సారం ఒక్కటే

నారాయణపేటరూరల్, నవంబర్19: అన్ని మతాల సారం ఒక్కటే అని పీఠాధిపతులు అన్నారు.ఆదివారం పేట మండలంలోని కొల్లంపల్లి గ్రామంలోని హజ్రత్ సయ్యద్ షా అహ్మద్ ఖతాల్ ఉస్సేని 549వ ఉర్సు సందర్భంగా 22వ సర్వధర్మ సమ్మేళనం కార్యక్రమం దర్గా పీఠాధిపతి సయ్యద్ జలాల్ ఉస్సేని అష్రఫి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి అన్ని మతాల పెద్దలు,గురువులు,పండితులు,సామాజిక,రాజకీయ పెద్దలు, ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి హాజరై దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసి మాట్లాడారు. ప్రతి సంవత్సరం ఈ దర్గాలో అన్ని మతాల గురువులను ఒకే దగ్గరకు పిలిచి ఈ సర్వధర్మ సమ్మేళనం నిర్వహించడం అభినందనీయమన్నారు. భిన్న మతాల ప్రజలు సోదరభావంతో, ఐక్యమత్యంతో జీవిస్తున్నారని ఇదే భారతదేశం లక్షణమన్నారు.ప్రజలు ఒకరినొకరు ఇతర మతాల వారిని గౌరవించాలన్నారు. వక్తలు మాట్లాడుతూ సాధువుల పుణ్యక్షేత్రం నుంచి మానవతా సందేశం అందుతుందన్నారు.అలాగే సాధువుల పుణ్యక్షేత్రాల నుంచే ప్రేమ బోధించబడుతుందన్నారు. ఇలాంటి సదస్సులు నిర్వహించడం వల్ల హిందూ ముస్లింల ఐక్యత పెంపొందుతుందన్నారు.